క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కూకట్‌పల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ బి.శరత్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మాధవినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంట నుంచి సాయంత్రం 6గంటలకు వరకు మాధవీనగర్, నవోదయ కాలనీ, విజయ్‌నగర్ కాలనీ, శుభోదయా కాలనీ, కేఆర్‌బీ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

వీఐటీ జేఈఈ అకాడమీ ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీఐటీ జేఈఈ అకాడమీని ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండల్‌రావు, దామోదర్‌రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, హిమగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహవీర్ జయంతి

కూకట్‌పల్లి: మహవీర్ జయంతి సందర్భంగా రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్ కమ్యూనిటీలోని జైన్ ఉద్యోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1200 మందికి పైగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండి మధుసూధన్‌రెడ్డి, జైన్ మతస్తులు పూనమ్ చంద్ జైన్, హేమేందర్ లోదా, దీపక్ జైన్, రంజన్ జైన్, అరుణ్‌సురాణా తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళులు

ఆల్విన్‌కాలనీ: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఆదివారం గీతా సెల్ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్ పాల్గొని సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొఘల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి స్వయం పాలన చేసిన మొనగాడని కొనియాడారు. రాచరికపు వ్యవస్థలో జమీందార్లు, జాగీర్దార్ల ఆగడాలను ఎదిరించి పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని పేర్కొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్ చౌరస్తాలో పరిన్‌దేవి ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, అనిల్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, అగ్రవాసు, యాదగిరి, ప్రదీప్‌రెడ్డి, బాలస్వామి, మౌలాషా, వాలి నాగేశ్వరరావు, మహేష్, రవీందర్, సతీష్, శ్రీను, వైద్యులు మల్లికార్జున, పి.వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, కె.భార్గవి పాల్గొన్నారు.


దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో నివసిస్తున్న స్వామి కుమారుడు సదాశివం అనే దివ్యాంగుడికి వీల్‌చైర్‌ను హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ అందజేసింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ వారికి వీల్‌చైర్‌ను అందజేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, మధులత, వాలి, నాగేశ్వరరావు, సవిత్రి, లలిత, ప్రవీణ్, వినోద్, భాగ్యరాజ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీరుస్తున్నాయి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లోని చైతన్యనగర్ వినాయక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజాదేవిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవికాలంలో రోజురోజుకు ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, నాయినేని చంద్రకాంత్‌రావు, వి. నరసయ్య, సిహెచ్. బాలరాజు, యాదగిరి, శంకర్, సత్యనారాయణ, అనిల్ కుమార్, నవీన్‌చారి, మల్లేష్, బాలకృష్ణ, శ్యామ్, రమేష్, రవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి

భవిష్యత్‌కు దిక్సూచి
ఇస్కాన్ సమ్మర్ గీతా క్యాంప్

- ఆధ్యాత్మికతతో పాటు ఇతర రంగాల్లో శిక్షణ
- ఈ ఏడాది మూడు సమ్మర్ క్యాంపుల నిర్వహణ
- విద్యార్థులను సన్మార్గంలో నడింపించడంలో గీతా క్యాంపు దోహదం



భోజనాలు చేస్తున్న విద్యార్థులు



ఇస్కాన్ దేవాలయంలో ఆధ్యాత్మిక తరగతులకు హాజరైన విద్యార్థులు



పాటలు పాడుతున్న చిన్నారులు



ఆల్విన్‌కాలనీ: చిన్నారులకు ఆధ్యాత్మిక విషయాలు నేర్పిస్తూ వారిని ఉన్నతమైన మార్గంలో నడిచే విధంగా అంతర్జాతీయ ఇస్కాన్ కూకట్‌పల్లి శాఖ శిక్షణ అందిస్తోంది. ప్రతి సంవత్సరం వేసవికాలంలో విద్యార్థుల సెలవులను దృష్టిలో ఉంచుకొని వారు సన్మార్గంలో పయనించేందుకు ఉపయోగపడే ఆధ్యాత్మిక ప్రబోధాలు, పాటలు, యోగా, సంగీతం, చిత్రలేఖనం, నాటకాలు, భజనలు, భగవద్గీత సారాంశం, పెద్దల పట్ల విధేయత, క్రమశిక్షణ వంటి వాటిల్లో శిక్షణ ఇస్తారు. కూకట్‌పల్లి సర్కిల్ కమల ప్రసన్ననగర్‌లోని ఇస్కాన్ దేవాలయంలో ఈ సమ్మర్ క్యాంపు ఈనెల 6వ తేదీ నుంచి కొనసాగుతోంది.

15 ఏళ్లుగా సమ్మర్ క్యాంపు..

15 ఏళ్లుగా భగవద్గీతలోని విలువైన అంశాలను గీతా సమ్మర్‌క్యాంప్ ద్వారా అందిస్తూ వారిలో దాగి ఉన్న చైతన్యాన్ని వెలికితీస్తున్నారు. గీతా సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థినీ, విద్యార్థులు అనేక రంగాల్లో రాణించటంతో పాటు విద్యలో కూడా చురుగ్గా ఉంటూ మరింత ఉన్నత విద్య అభ్యసించేలా జ్ఞాపకశక్తి పెంపొందించేలా తెలుగు, హిందీ, ఇంగ్లిష్ వంటి భాషల్లో ప్రావీణ్యత సంపాదించేలా ఈ శిక్షణ అందించటం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఈ క్యాంపులో శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించారు.

మూడు విడతలుగా..

ఇస్కాన్ గీతా సమ్మర్ క్యాంప్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు మక్కువ చూపటంతో ఈ సంవత్సరం మూడు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలుపుతున్నారు. ఇదే విధంగా ఈ సంవత్సరం కూడా గీతా సమ్మర్ క్యాంప్‌ను మూడు విడతలుగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భక్తితో కూడిన పాటలు, పెద్దల పట్ల సంస్కారం, శ్లోకాలు, డ్యాన్స్, డ్రామాలు, నాటక ప్రదర్శనలు, గీతోపదేశాలు వంటి వాటిలో చిన్నారులకు తర్ఫీదు అందించనున్నారు.

6 నుంచి 18 ఏళ్లు లోపు వారికే..

ఈ సమ్మర్ క్యాంప్ ఏప్రిల్ 6 నుంచి 18 సంవత్సరాలలోపు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఏప్రిల్ 15 నుంచి 23వ తేదీ వరకు... 23 నుంచి మే 7 తేదీ వరకు.. మే 9 నుంచి 17వ తేదీ వరకు మూడు విడతల్లో శిక్షణ అందించనున్నట్లు ఇస్కాన్ సంస్థ కూకట్‌పల్లి శాఖ డైరెక్టర్ మహాశృంగ దాస్ తెలిపారు. ఉదయం 7గంట నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. అనంతరం మధ్యాహ్నం మహా ప్రసాదం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమొంటోలు, ధ్రువపత్రాలతో పాటు సత్కార కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఎంతో ఇష్టంగా నేర్చుకుంటున్నా



గీతా సమ్మర్ క్యాంపు ద్వారా వేసవిలో మేము మంచి మంచి విషయాలు నేర్చుకుంటున్నాం. పాఠశాలలో చదువులు మాత్రమే చెబుతారు. గీతా క్యాంపులో పాటలు, నాటకాలు, డ్రాయింగ్, రైటింగ్, సంగీతం వంటివి నేర్పిస్తున్నారు. ఇవి కొత్తగా ఉన్నా నేను ఎంతో ఇష్టంగా నేర్చుకుంటున్నా. నాతో పాటు నా మిత్రులు వాళ్ల బంధువులు కూడా వచ్చి శిక్షణ పొందుతున్నారు. ఈ సమ్మర్ క్యాంపులో పాఠశాల విద్యార్థులే కాకుండా మరిన్ని విషయాలు తెలుసుకున్న మిత్రులతో నాకు పరిచయం ఏర్పడింది.

– సాయిచరణ్, గీతా క్యాంపు విద్యార్థి

సమ్మర్ క్యాంపుతో పాటు ప్రతి ఆదివారం...



విద్యార్థులకు భాషాపరంగా, సంస్కృతిపరంగా క్రమశిక్షణతో కూడిన విలువలను నేర్పించటమే ఇస్కాన్ సంస్థ ముఖ్య ఉద్దేశం. పాఠశాలలో విద్యను మాత్రమే అభ్యసిస్తుంటారు. ఇస్కాన్ గీతా క్యాంపులో భగవద్గీత, గీతోపదేశంలోని మంచి మాటలను విద్యార్థులకు నేర్పిస్తున్నాం. మరిన్ని క్యాంపులు నిర్వహించి మా పిల్లలకు సన్మార్గాన్ని చూపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కూకట్‌పల్లి ఇస్కాన్ సంస్థ సమ్మర్ క్యాంపుతో పాటు ప్రతి ఆదివారం కూడా విద్యార్థులకు వివిధ రకాల విషయాలతో కూడిన మాటలు నేర్పిస్తూ విద్యలో రాణించేలా కృషి చేస్తున్నాం.

– మహాశృంగదాస్, ఇస్కాన్ డైరెక్టర్, కూకట్‌పల్లి శాఖ

నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే

బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకుడు రవికుమార్ చేపట్టిన పాదయాత్ర మూడో రోజుకు చేరుకుంది. ఈ యాత్ర ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని జలకన్య హోటల్ నుంచి సాయి నగర్ వెస్ట్, ఈస్ట్, ఆదిత్యనగర్, ఆల్విన్‌కానీ సెకండ్ ఫేజ్‌ల వరకు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పుకునే ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఇక్కడ సమస్యలు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. మంజీరా పైపులైన్ తవ్వి రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయడం లేదన్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు డివిజన్‌లో చెప్పుకోలేనన్ని సమస్యలు కనిపిస్తున్నాయని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇస్తూ పాదయాత్ర ముందుకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామరాజు, సీనియర్ నాయకుడు నరేందర్‌రెడ్డి, బీజేవైఎం ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజిత్ వర్మ, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రవీందర్‌రావు, కో కన్వీనర్ మణిభూషణ్, డివిజన్ జీఎస్‌లు రఘు, రాజు, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, వినోదరావు, నరసింహాచారి, వెంకటస్వామి రెడ్డి, రాయల్, శ్రీను, రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, అనిల్‌కుమార్ యాదవ్, ఎత్తరి రమేష్, శివాజీ, ఉపాధ్యక్షుడు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న రవికుమార్, నాయకులు

నందమూరి తారక రామారావు యుగ పురుషుడు



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్ వద్ద నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ వెటర్న్ టోర్నమెంట్ 2023 ముగింపు వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్న ఎన్‌టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు నేటికీ కూడా ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. ఆయనను దగ్గర నుంచి చూసిన వ్యక్తుల్లో తాను ఒకడినని చెప్పారు. అదే విధంగా మందడి శ్రీనివాసరావు నిర్మిస్తున్న పాఠశాలకు ఎన్‌టీఆర్ పేరు పెడుతున్నామని అన్నారు. తెలుగువారి కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన యుగ పురుషుడు ఎన్‌టీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వేములపల్లి రాజారావు, విజయ రాజు, రవిప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీవీర అభయాంజనేయస్వామి ఆలయ చైర్మన్‌గా బలరాం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లోని శ్రీవీర అభయాంజనేయ స్వామి దేవాలయానికి నూతన చైర్మన్‌గా మక్కాల బలరాంను ఎన్నుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత 14 సంవత్సరాలుగా దేవాలయానికి కమిటీ వేయకుండా చైర్మన్‌గా కొనసాగుతున్న బి.గోపాల్ ముదిరాజ్‌పై స్థానికులలో తలెత్తిన వ్యతిరేకతతో కొంతకాలంగా నూతన కమిటీ ఏర్పాటు చేయాలనే దిశగా స్థానికులు ఐక్యంగా పోరాటం చేస్తూ వచ్చారు. శ్రీరామ నవమి ఉన్నందున స్వామివారి కల్యాణం అనంతరం నూతన కమిటీ వేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఆదివారం జరిగిన సమావేశంలో ఆలయ చైర్మన్‌గా మక్కాల బలరాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాల్‌రాజు, రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.



పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ

ఓల్డ్ బోయిన్‌పల్లి: పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను మేడ్చల్ అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఓల్డ్ బోయిన్‌పలిలోన్లి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా కోఆర్డినేటర్ రీతుతో కలసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పన్నాల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జిల్లాలోని పల్లెపల్లెకు, ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి, దేశంలో జరుగుతున్న పరిణామాలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ఇన్‌చార్జ్ కాలేరు రామోజీ, జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ మంగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్, బీజేపీ మల్కాజ్‌గిరి కన్వీనర్ సదానద్‌గౌడ్, రాష్ట్ర, జిల్లా ఓబీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూము శ్రావణ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



మూసాపేట: మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ జన్మదిన వేడుకలు మూసాపేటలోని కేపీఎం గ్రౌండ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, పండాల సతీష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, మందడి శ్రీనివాస్, శిరీష బాబురావు, సబిహా బేగం, మాజీ కార్పొరేటర్ బాబూరావు, మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులు హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తన జన్మదినం సందర్భంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు తూము శ్రావణ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు.



తూము శ్రావణ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

బీఆర్ఎస్ పార్టీ బెదిరింపులకు భయపడేది లేదు

కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు

మోతీనగర్: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు తమదేనని కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు పేర్కొన్నారు. బీజేపీ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరగటం చూసి జీర్ణించుకోలేక అధికారపార్టీ నేతలు దాడులు, విధ్వంసాలకు దిగడం షరామామూలైపోయిందన్నారు. అల్లాపూర్ డివిజన్, రాజీవ్ గాంధీ నగర్‌లో కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు బీజేపీ పార్టీ దిమ్మెను ధ్వంసం చేశారని ఇలాంటి అనైతిక చర్యను ఖండిస్తున్నామని అన్నారు. ఒక్క బీజేపీ దిమ్మెను ధ్వంసం చేస్తే డివిజన్ వారీగా వందలాది బీజేపీ పార్టీ దిమ్మెలను ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న బీజేపీ ఆవిర్భావ దినోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ మాటలను నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. పాలనను పక్కన పెట్టి సీబీఐ, ఈడీ దాడుల నుంచి తన కుటుంబాన్ని ఎలా కాపాడుకోవాలన్న విషయంపై దృష్టి పెట్టారన్నారు. విద్యావంతులు, వివేకవంతులైన తెలంగాణ ప్రజలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి అంబ్రేష్ రాజు, బీజేపీ నేతలు నాగరాజు, వినోద్‌కుమార్ గౌడ్, మురళి, రవి, బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట డివిజన్‌లో పర్యటిస్తున్న మాధవరం కాంతారావు, బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి ఓబీసీ మోర్చా కోకన్వీనర్‌గా సతీష్ కుమార్‌గౌడ్

మూసాపేట: బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఓబీసీ మోర్చా కో–కన్వీనర్‌గా ఫతేనగర్ డివిజన్ సమతానగర్‌కు చెందిన నాయకుడు గండోళ్ల సతీష్‌కుమార్ గౌడ్‌ని ఆదివారం నియమించారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జేవీఎస్ మంగేష్‌కుమార్ చేతుల మీదుగా నియామకపత్రం అందించారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ కోడిచర్ల వినోద్, రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మల్లేష్ గౌడ్, రామ్మోహన్, నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పోలాకి కిశోర్, పాల్గొన్నారు.

ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధిస్తాం





గోదా కృష్ణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, హాజరైన కార్యకర్తలు

- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో జరిగిన సభకు వేలాదిగా వచ్చిన కార్యకర్తలు

ఆల్విన్‌కాలనీ: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గోదా కృష్ణ ఫంక్షన్ హాల్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ చేసిన ఎన్నో ఉద్యమాల పోరాటల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. రెండుసార్లు అధికారం చేపట్టి తెలంగాణలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. పరిపాలన విషయంలో దేశానికే దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. నేడు యావత్ దేశం తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన చేస్తున్నారని తెలిపారు. కోట్ల నిధులు వెచ్చించి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు.

ప్రతిపక్షాల దుశ్చర్యలను తిప్పికొట్టాలి...

తప్పుడు కథనాలు సృష్టించే ప్రతిపక్ష పార్టీల నాయకుల దుశ్చర్యలు తిప్పి కొట్టే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాలను ధరలు అడ్డగోలుగా పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తోందన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీరు దుర్మార్గపు ఆలోచనతో పేద, మధ్య తరగతి ప్రజల దోపిడీ చేసి అదానీ, అంబానీలకు కట్టబెడుతోందని విమర్శ/ ఃచారు. ఈ మధ్య కొంత మంది కొత్త బిచ్చగాళ్లు తిరుగుతూ ఇన్ని నిధులు ఖర్చు చేసారా? ఎక్కడ చేశారని అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని అన్నారు. మేము చేసిన అభివృద్ధిపై అంకెలతో చెప్పే దమ్ము, ధైర్యం ఉంది కాబట్టే ప్రజల్లో తిరుగుతున్నామని దీటుగా జవాబు ఇచ్చారు.

దేశానికి, రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టే శ్రీరామరక్ష

◆ అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలకు ఏమి చేశామో, ఏమి చేయాలో మాకు తెలుసు అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ముచ్చటగా హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎనిమిదేళ్లలో ఏమి చేశామని, రాబోయే రోజుల్లో ఏమి చేయబోతున్నాం అని ప్రజలకు వివరించాలని సూచించారు. అదే విధంగా దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అనే విషయాన్ని మరోసారి చాటి చెప్పాలన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

◆ బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా చూసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తలు పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను ఎవరికి అందించామో తెలియజేసే ప్రగతి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వార్డు, ఏరియా కమిటి సభ్యులు, బస్తీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, పార్టీ ప్రధాన, అనుబంధ కమిటీలు, బస్తీ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.